క్లుప్తంగా

సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి


ప్రతాప్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే బాబు

ఐరాల: గ్రామ సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కార్యాలయంలో గ్రామ సచివాలయ కన్వీనర్ల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిని ఎమ్మెల్యే సత్కరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

ఏపీ ఎన్‌జీఓ నాయకుల తీరు మారాలి

చిత్తూరు కలెక్టరేట్: ఏపీ ఎన్‌జీఓ నాయకులు తీరు మార్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివయ్య, కార్యదర్శి హరిప్రసాద్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ బాలాజీ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆ సంఘ నాయకులు విలేకరులతో మాట్లాడారు. తమ సంఘంపై ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ బురద చల్లుతోందని, దీనికి స్వస్తి పలకకపోతే తాము కూడా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తామన్నారు. తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్. సూర్యనారాయణపై వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి దేవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నరేష్ బాబు, హేమాద్రి, జాయింట్ సెక్రటరీలు మనోజ్ కుమార్ హరిప్రసాద్, చిత్తూరు తాలూకా అధ్యక్షులు ఫిలిప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు

- పీసీపీఎన్‌డీటీ నోడల్ ఆఫీసర్ రవిరాజు


స్కానింగ్ సెంటర్‌లో తనిఖీ చేస్తున్న రవిరాజు

చిత్తూరు రూరల్: స్కానింగ్ సెంటర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పీసీపీఎన్‌డీటీ నోడల్ ఆఫీసర్ రవిరాజు ఆదేశించారు. చిత్తూరులోని పలు స్కానింగ్ సెంటర్లు, ప్రైవేటు ఆసుపత్రులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ధరల పట్టిక, సిబ్బంది వివరాలు, ఇతరత్రా వాటిపై ఆరా తీశారు. లింగ నిర్ధారణకు సంబంధించిన బోర్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏఆర్‌టీ, ల్యాబ్, ఎక్స్‌రే రిజిస్ట్రేషన్లను త్వరితగతిన చేసుకోవాలన్నారు. తనిఖీలో అధికారులు రమేష్‌రెడ్డి, శ్రీనివాసులు, జయరాముడు పాల్గొన్నారు.

పోలీస్, ఎస్ఐ మాక్ టెస్ట్‌కు స్పందన

చిత్తూరు కలెక్టరేట్: నగరంలోని కుట్టి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు శుక్రవారం నిర్వహించిన ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల మాక్ టెస్ట్‌కు విశేష స్పందన లభించింది. నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఈ టెస్ట్‌ను నిర్వహించారు. సంస్థ నిర్వాహకురాలు పవన కుమారి మాట్లాడుతూ, జిల్లాలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పరీక్షలో లక్ష్మణ్ 114 మార్కులతో మొదటి స్థానం, సయ్యద్ సమీవుల్లా 112 మార్కులతో రెండవ స్థానం లో నిలిచారని చెప్పారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'
  చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు


లబ్ధిదారులకు బుక్‌లెట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గుడిపాల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, ఇదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పునరుద్ఘాటించారు. మండలంలోని పేయనపల్లె పంచాయతీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వం ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని బుక్‌లెట్ల ద్వారా తెలియజేశారు. అర్హులైనప్పటికీ పథకాలు అందని పక్షంలో దరఖాస్తు చేసుకోవాలని, వారికి అవి అందేలా చూస్తానన్నారు. అలాగే ప్రజలు నివేదించిన సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

పేయనపల్లె పంచాయతీలోని పేయనపల్లె వడ్డి ఇండ్లుకు చెందిన తెలుగుదేశం నాయకులు ప్రభాకర్, సుబ్రమణ్యం, మురుగయ్య, కిరణ్, గోపి, కన్నయ్యనాయుడుతో పాటు మరికొందరు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ జనార్దన్, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, యోవాన్, రజనీకాంత్, శిలంబరసన్, సాయి, వెంకటేష్‌రెడ్డి, శ్యామ్, ఏసయ్య, రవీంద్రారెడ్డి, శ్యామ్,రమణ, గోపి, క్రిష్ణారెడ్డి, తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్, ఎంపీడీఓ ఉపేంద్ర, ఎంఈఓ రామ్‌నాయక్, ఏఈలు హేమంత్, జయచంద్రారెడ్డి, గణేష్, ఏపీఎం ఈశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


పార్టీ చేరిన టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే

సంక్రాంతికి ఆర్టీసీ ఆదాయం రూ.21.16 లక్షలు

- జిల్లా వ్యాప్తంగా 63 ప్రత్యేక బస్సులు

చిత్తూరు రూరల్: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఆర్టీసీ వివిధ ప్రాంతాలకు నడిపిన ప్రత్యేక సర్వీసుల ద్వారా రూ.21.16లక్షల ఆదాయం గడించింది. ఈ నెల 10 నుంచి 19 వరకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశారు. చిత్తూరు నుంచి ప్రత్యేక బెంగుళూరు, తిరుపతి తదితర ప్రాంతాలకు మొత్తం ఐదు డిపోల నుంచి పదిరోజులుగా 63 సర్వీసులను నడిపారు. ఈ బస్సులు 46,432 కిలోమీటర్లు తిరిగితే 4,618 మంది ప్రయాణికులు ప్రయాణించారు. ఈ సర్వీసుల్లోనూ సాధారణ చార్జీలనే వసూలు చేయడం, ముందుగానే ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించడంతో ప్రైవేట్ ట్రావెల్స్‌ను పెద్దగా ఎవరూ ఆశ్రయించలేదు. ఆర్టీసీ సర్వీసులనే ఎక్కువగా సద్వినియోగం చేసుకున్నట్టు ఆదాయం చెప్పకనే చెప్పింది.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు


పీహెచ్ వాడలో అధికారులతో కలిసి పారిశుధ్యం పరిశీలిస్తున్న మేయర్ అముద

చిత్తూరు అర్బన్: నగరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ ఎస్.అముద చెప్పారు. శుక్రవారం «ఫ్రైడే డ్రైడే» కార్యక్రమం పురస్కరించుకుని 39వ వార్డు పరిధిలో వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులతో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా డెంగీ జ్వరాల నివారణపై వార్డులో ప్రజలకు అవగాహన కల్పించారు. గృహాలు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీటి కారణంగా దోమల మోత పెరిగి విషజ్వరాలు ప్రబలుతున్నాయని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తమై నిల్వ నీరు లేకుండా చూడాలన్నారు. నీటిని నిల్వ చేసే పాత్రలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, డ్రై డే పాటించాలని కోరారు. అధికారులతో కలిసి పలు గృహాలను పరిశీలించారు. డెంగీ నియంత్రణపై అవగాహన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

డీటీసీలో ఉచిత వైద్య శిబిరం


డీటీసీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న అధికారులు

చిత్తూరు రూరల్: రోడ్డు భద్రత వారోత్సవాన్ని పురస్కరించుకుని చిత్తూరు డీటీసీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నారాయణాద్రి ఆసుపత్రి వైద్యులు దాదాపు 300 మంది కార్మికులకు వైద్యపరీక్షలు చేశారు. డీటీసీ బసిరెడ్డి మాట్లాడారు. రోడ్డు భద్రత సూచనలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంవీఐ రాజేశ్వరరావు, వాసుదేవరెడ్డి, శ్వేత, గాయత్రి, మురళి, శివకుమార్, ఏఓ మురళి, డాక్టర్లు ఐశ్వర్య, లక్ష్మీ శిరీష తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

చిత్తూరు రూరల్: చిత్తూరు మురకంబట్టులోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఉదయం 9.30 గంటలకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చిన్నపిల్లల వార్డు, టీబీ పరీక్ష కేంద్రం తనిఖీ


టీబీ విభాగంలోని ల్యాబ్‌ను తనిఖీ చేస్తున్న డీసీహెచ్ఎస్, డీఎంఅండ్‌హెచ్ఓ

చిత్తూరు రూరల్: చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని చిన్నపిల్లల వార్డును శుక్రవారం డీఎంఅండ్‌హెచ్ఓ జి.ప్రకాశం, డీసీహెచ్ఎస్ బీఎస్‌కే నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వైద్య సేవలు, పరికరాలు, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా..? లేదా? క్షుణంగా పరిశీలించారు. పిల్లల వార్డులో సదుపాయాలతో పాటు మెరుగైన వైద్యసేవలు అందించాలని డాక్టర్లు, సిబ్బందికి సూచించారు. అలాగే జిల్లా క్షయ నివారణ విభాగంలోని ల్యాబ్‌ను తనిఖీ చేశారు. కలెక్టర్ హరినారాయణన్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఆరా తీశారు.

చెరువు స్థలం ఆక్రమణ.. షెడ్డు తొలగింపు


షెడ్డును తొలగిస్తున్న కార్పొరేషన్ అధికారులు

చిత్తూరు అర్బన్: చిత్తూరులోని గంగినేని చెరువు వద్ద స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మిస్తున్నట్టు నగర కమిషనర్ అరుణకు ఫిర్యాదు అందడంతో ఆమె స్పందించారు. ఆమె ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం గంగినేని చెరువు వద్ద షెడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామకృష్ణుడు ఆక్రమణ నిజమేనని తేల్చారు. షెడ్డు వేస్తున్న వ్యక్తుల వద్ద ఎలాంటి రికార్డులు లేకపోవడంతో షెడ్డును తొలగించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారులు మురళీకృష్ణ, జాకీర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం

పలమనేరు: వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా మీడియా సెక్రటరీగా పలమనేరుకు చెందిన సుభాన్ నియమితులయ్యారు. శుక్రవారం ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షుడు అన్సారీ నియామక పత్రం పంపించారు.

ఇంటింటికీ సంక్షేమం


తిమ్మోజుపల్లెలో ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో
  పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

బంగారుపాళెం: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఇంటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మండలంలోని తిమ్మోజుపల్లె పంచాయతీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా? అని అడిగి తెలుసుకున్నారు. మూడేళ్లలో లబ్ధిదారులు వివిధ పథకాల రూపేణా పొందిన లబ్ధిని బుక్‌లెట్ల ద్వారా తెలియజేశారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాని ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా, పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. సీఎంను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచ్ రేఖ, ఉప సర్పంచ్ భగత్‌రెడ్డి, వడ్డెర, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు మొగిలీశ్వర్, అమరనాథ్, జిల్లా పార్టీ కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి రఘుపతిరాజు, రైతు ఉత్పత్తిదారుల సంఘం మాజీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పాలాక్షిరెడ్డి, అరుణామల్‌రెడ్డి, ఎంపీడీఓ హరిప్రసాద్, తహసీల్దార్ బెన్నురాజ్, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు బొమ్మాయిపల్లెలో..

బొమ్మాయిపల్లెలో శనివారం ఉదయం 9 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహిస్తారని ఎంపీడీఓ తెలిపారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

చిత్తూరు అర్బన్: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో వార్డు కార్యదర్శులు, నోడల్ అధికారులు, హౌసింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ, నగరంలోని ఏడు లేఅవుట్లలో 1,273 ఇళ్లను మార్చి 15లోపు పూర్తి చేయాలన్నారు. మార్చి 22న సామూహిక గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించడంతో పనులు వేగవంతం చేయాలన్నారు. ఇక తేనెబండకు కమిషనర్, తిమ్మసముద్రంకు ఏసీపీ రామకృష్ణుడు, మురకంబట్టుకు డీఈ రమణ, అనుప్పల్లెకు ఏఈ శ్రీధర్, బండపల్లెకు మెప్మా గోపి నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. లబ్ధిదారులు, అధికారులను సమన్వయం చేస్తూ నోడల్ అధికారులు పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

కేంద్రాలతో 'భవిత' ఉజ్వలం




ఎంఆర్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డి, పూతలపట్టులో..

ఐరాల: దివ్యాంగ పిల్లల ఉజ్వల భవితకు భవిత కేంద్రాలు బాసటగా నిలుస్తున్నాయని ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక భవిత కేంద్రంలో 15మంది ప్రత్యేక ప్రతిభావంతులకు కిట్లను పంపిణీ చేసి ఎంఈఓ మాట్లాడారు. శారీరక, మానసిక లోపాలున్న పిల్లలను గుర్తించి భవిత కేంద్రంలో చేర్పించాలని కోరారు. ఈ కేంద్రాలలో ప్రత్యేక ఉపాధ్యాయులతో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి, రాజారెడ్డి, ఐఆర్టీ కవిత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూతలపట్టులో..

పూతలపట్టు: మండలంలోని భవిత సెంటర్‌లోని శుక్రవారం 12మంది ప్రత్యేక ప్రతిభావంతులకు కిట్లను పంపిణీ చేశారు. వీటిని ఎస్ఐఈపిఐడి సహకారంతో, సమగ్ర శిక్షణ చిత్తూరు ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది లావణ్య, సుప్రియ, రేష్మ పాల్గొన్నారు.

26 నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలు నిషేధం

నగరి: ఈ నెల 26వ తేదీ నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలను నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ (హోల్ సేల్, రిటైల్ షాప్) యజమానులు, వినియోగదారులు సహకరించి నగరి పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఉత్తర్వులను అతిక్రమిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 మేరకు ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలకు చదరపు అడుగుకు రూ.100ల చొప్పున, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వినియోగదారులకు రూ.250 నుంచి రూ.500 వరకు, దుకాణదారులకు రూ.2500ల నుంచి రూ.40 వేల వరకు జరిమానా విధిస్తామని పేర్కొన్నారు.

పౌర సేవలు మరింత విస్తృతం


సమావేశానికి హాజరైన కమిషనర్, ఇతర అధికారులు

చిత్తూరు అర్బన్: నగర, పురపాలక సంఘాల పరిధిలో పౌర సేవలను మరింత విస్తృతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుంచి మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్, ప్లాస్టిక్ నిషేధం, రీ సర్వే, రోడ్ల మరమ్మతుల అంశాలపై సమీక్షించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి కాన్ఫరెన్స్‌లో కమిషనర్ అరుణ, ఇతర అధికారులు హాజరయ్యారు. అరుణ మాట్లాడుతూ నగరపాలక పరిధిలో ప్లాస్టిక్ నిషేధం అమలుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అవగాహన కార్యక్రమాలతో పాటు, తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుం విధిస్తున్నట్లు చెప్పారు. జనవరి 26 తేదీ నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం పై తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రీ సర్వే కార్యక్రమం కొనసాగుతుందని, ఇప్పటికే 50 వార్డుల పరిధిలో గ్రామసభలు పూర్తి చేశామని, కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. రోడ్ల మరమ్మత్తులు, పన్ను వసూలు, పురోగతి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా రీ-సర్వే పక్కగా చేపట్టాలని, క్లాప్ యూజర్ చార్జీల వసులు శాతం పెంచాలని ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. రోడ్ల మరమ్మతులు వేగంగా పూర్తి చేయించాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఈ ధనలక్ష్మి, ఏసీపీ రామకృష్ణుడు, ఇతర అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

పకడ్బందీగా భూముల రీ సర్వే

కార్వేటినగరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆర్డీఓ సుజన ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పలు ప్రాంతాల్లో సాగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా రెవెన్యూ సిబ్బంది సర్వే చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సర్వే రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్వేయర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ సుజన

యువతే దేశానికి వెన్నెముక


విద్యార్థికి బహుమతి అందజేస్తున్న మంత్రి ఆర్కే రోజా

- కసి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే
- మహిళను అణిచేందుకు క్యారెక్టర్‌పై దెబ్బ కొడతారు
- మంత్రి ఆర్కేరోజా

నగరి: యువతే దేశానికి వెన్నెముక అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి ఆర్కే రోజా తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డేలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మన దేశ జనాభాలో 50 శాతం మంది యువత ఉందన్నారు. యువత అనుకుంటే చరిత్ర సృష్టిస్తారని, తలరాతలు మారిపోతాయాయన్నారు. డిగ్రీ స్థాయి నుంచే భవిష్యత్తుపై సరైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తాను సినీ రంగానికి పరిచయమైనప్పుడు హీరోయిన్‌కి తగ్గ కలర్ లేదని, డైలాగులు పలకడం రావడం లేదని హేళన చేశారని తెలిపారు. తాను కసి, పట్టుదలతో అన్నీ నేర్చుకున్నానని తెలిపారు. తనతో పోటీ పడి డ్యాన్స్ చేసే వారు సినీ పరిశ్రమలో శిల్పాశెట్టి, రోజా అని స్వయానా డ్యాన్స్ దిగ్గజం ప్రభుదేవా అన్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నామినేషన్ చేసేందుకు ఒక్కరోజు ముందు సీటు ఇచ్చి నగరికి పంపారని తెలిపారు. కొంతమంది వెన్నుపోటు వలన తాను ఓడిపోవాల్సి వచ్చిందన్నారు. రెండోసారి చంద్రగిరిలోనూ ఓడిపోయానన్నారు. ఓడినా కుంగిపోలేదని ఓటమిని అనుభవంగా మార్చుకొని విజయం సాధించానన్నారు. ఎవరైతే తనని అసెంబ్లీలోకి రానివ్వకుండా చేశారో వారి ముందే తన సత్తాచాటానన్నారు. ప్రధానంగా మహిళలు ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకుంటుంటే వారిని మానసికంగా ఇబ్బంది పెట్టి వెనక్కి పంపించేందుకు ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా వారి క్యారెక్టర్ మీద దెబ్బకొడతారని, మన క్యారెక్టర్ మీద తల్లిదండ్రులకన్నా మనకే ఎక్కువ నమ్మకం ఉండాలని వివరించారు. జీవిత గమ్యాన్ని చేరుకోవడానికి నిరంతరం విశ్వాసంతో కృషి చేయాలన్నారు. ఫ్రెషర్స్‌డే సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ చైర్మన్ బాలన్, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, ఎంపీడీవో చంద్రమౌళి, సీఐ శ్రీనివాసంతి పాల్గొన్నారు.

అతివలే అధికం

- ఓటర్ల జాబితాతో తేలిన వైనం

యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ సంధానంతో తాజాగా ప్రకటించిన ఓటర్ల జాబితాలో పూతలపట్టు నియోజక వర్గంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారని తేలింది. జాబితా ప్రకటన తరువాత పురుషుల ఓటర్ల కంటే మహిళలు సుమారు 2 వేల మంది ఎక్కువగా ఉన్నారు. నియోజక వర్గంలోని యాదమరి, బంగారుపాళ్యం, ఐరాల, తవణంపల్లె, పూతలపట్టు మండలాలు ఉన్నాయి. ఈ మండలాలలో 242 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా బంగారుపాళ్యం మండలంలో 66 కేంద్రాలు కాగా అత్యల్పంగా ఐరాల మండలంలో 41 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 2,1,407 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,07,365 మంది, మహిళలు 1,09,209 మంది ఓటర్లు ఉన్నారు.

ఆధార్ అనుసంధానంతో మార్పులు

ఆధార్ అనుసంధానంతో ఓటర్ల జాబితాలో మార్పులు చేసుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. ఇదే జరిగితే ఇంకా ఓటర్లు పెరిగే అవకాశం ఉంది. ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ ప్రస్తుతానికి 80 శాతం మాత్రమే పూర్తయింది. మరో పది రోజుల్లో ఇది పూర్తి కానుంది. కొత్తగా ఓటరు నమోదు ప్రక్రియ ద్వారా మరిన్ని ఓట్లు చేరనున్నాయి.

ఓటర్ల వివరాలు

మండలం	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
యాదమరి	48	19865	19611	04	39480
బంగారుపాళ్యం	66	29121	29605	04	58730
ఐరాల	41	19733	20144	01	39888
పూతలపట్టు	42	17796	18276	02	36074
తవణంపల్లె	45	20810	21423	02	42235
మొత్తం	242	107365	109029	13	216407

బాధ్యతగా రహదారి భద్రత


మాట్లాడుతున్న ఎంవీఐ మధుసూదన్

పలమనేరు: రహదారి భద్రత నియమాలను పాటించడం అందరి బాధ్యతని ఎంవీఐ మధుసూదన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రవాణాశాఖ కార్యాలయంలో 34వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల బస్సు డ్రైవర్లకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎంవీఐ మాట్లాడుతూ డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. పరిమితికి మించి ఆటోల్లో పిల్లలను ఎక్కించకూడదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని వెల్లడించారు. విద్యావంతులు సైతం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు పర్యాయాలకు మించి రూల్స్ అతిక్రమించి పట్టుబడితే లైసెన్స్ పూర్తిగా రద్దు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

27న ధర్మకర్తలి మండలి సమావేశం

కాణిపాకం (యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ధర్మకర్తలి మండలి సమావేశం ఈ నెల 27న శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. మండలి సభ్యులు, ఆలయ అధికారులు హాజరు కావాలని కోరారు.